క్లుప్తంగా

స్టార్టర్లు ఎత్తుకెళ్లిన దొంగలు



స్టార్టర్ ఎత్తుకెళ్లడంతో ఖాళీగా డబ్బా

కుంటాల: మండల కేంద్రం శివారులో పొలా ల వద్ద ఉన్న బోరుబావుల స్టార్ట ర్లను శని వా రం రాత్రి దొంగలు ఎ త్తుకెళ్లారు. వివరా ల్లోకి వెళితే కుంటా లకు చెందిన కొత్త కాపుదత్తు, పండరి, తోట రాఘవేందర్ అనే రైతులు తమ పొలాల వద్ద బిగించిన స్టార్ట ర్లను ఎత్తుకెళ్లారు. ఇటీవల పంచాయతీ నర్స రీకి చెందిన స్టార్టర్ చోరీ కాగా..మళ్లీ బిగిం చారు. సదరు స్టార్టర్‌ను మళ్లీ ఎత్తుకెళ్లడం గమనార్హం. ఒక్కో స్టార్టర్ రూ.రెండు వేలు ఉంటుందని..దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితులు తెలిపారు.

సేంద్రియ ఎరువులనే వినియోగించాలి

సోన్: మండలంలోని మాదాపూర్ గ్రామ రైతువేదికలో ఆదివారం విశ్వ ఆగ్రోటెక్ ఎండీ సుభాష్, జిల్లా వ్యవసాయాధికారి అంజిప్ర సాద్ ఆధ్వర్యంలో సేంద్రియ ఎరువుల విని యోగంపై రైతులకు అవగాహన కల్పించారు. గతేడాది జిల్లాలో 38వేల మెట్రిక్ టన్నుల యూరియా వినియోగించగా.. ఈ సంవత్స రం 42 వేల మెట్రిక్ టన్నులకు పెరిగిం దన్నారు. అయినప్పటికీ దిగుబడిలో ఎలాం టి తేడా లేదని తెలిపారు. రసాయన ఎరువు ల వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువులనే వాడాలని సూచించారు. భూసార పరీక్షల చేసుకుని ఫలితాలకు అనుగుణంగా ఎరువు లు వినియోగించాలని పేర్కొన్నారు. అంతకు ముందు పహల్గాం ఉగ్రదాడిలో అమరులైన పర్యాటకులకు నివాళులర్పించారు. మేనేజర్ కృష్ణ, ఏఈవో అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

ముధోల్: మండలకేంద్రంలోని దక్షిణముఖి హనుమాన్ ఆలయ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తొట్లొల్ల శంకర్, సభ్యులుగా తాటివార్ రమేశ్, వరగంటి జీవన్, అనిల్, నారాయణ, మైత్రి సాయి నాథ్, సుభాశ్, పోతన్న తదితరులు ఎన్నిక య్యారు. అనంతరం అధ్యక్షుడిని కమిటీ సభ్యులు సన్మానించారు.

అర్హులనే ఎంపిక చేయాలి

ఖానాపూర్: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎం పికను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీ వో రత్నాకర్‌రావు అన్నారు. ఆదివారం మం డలంలోని బాదనకుర్తి గ్రామంలో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వేలో పాల్గొన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యుల తోపాటు పంచాయతీ సిబ్బంది అర్హులనే లబ్ధిదారులుగా గుర్తించాలని సూచించారు. గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

ఎల్ఓసీ అందజేత

భైంసారూరల్: కుంటాల మండలం అంబకం టి గ్రామానికి చెందిన గజ్జవ్వ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందు తుంది. బాధిత కుటుంబసభ్యులకు ఆది వారం తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి రూ.3లక్షల ఎల్ఓసీ పత్రాలు అందజే శారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రవీణ్, రవి తదితరులు ఉన్నారు.

గాలివానతో నష్టం




కడెం : కొలాంగూడలో పడిన స్తంభం

ఖానాపూర్: ఈదురుగాలులతో కూడిన వాన బీభత్సం సృష్టించడంతో పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో రైతుల పంట లకు నష్టం వాటిల్లింది. సదర్మాట్ ఆయకట్టు పరిధిలో వరి, నువ్వు, మొక్కజొన్న పంటలు నేలకొరిగాయి. మామిడికాయలు నేలరా లాయి. వరి కొనుగోలు కేంద్రాల్లో పంట ఉం డటంతో రైతులు ఆందోళన చెందారు.

కడెం: మండలంలోని గ్రామాల్లో శనివారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. కొలాంగూడలో ఓ విద్యుత్‌స్తంభం విరిగిపడింది. గ్రామాల్లోని వరిధాన్యం కొను గోలు కేంద్రాల్లో కొంత పంట తడిసింది.

ఉగ్రదాడి మృతులకు నివాళి



కనకాపూర్‌లో ర్యాలీ తీస్తున్న ప్రజలు

లక్ష్మణచాంద: కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ ఆదివారం మండలంలోని కనకాపూర్‌లో యూత్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వ హించారు. అనంతరం చౌరస్తాలో మృతులకు సంతాపం పాటించారు. మేకల రాజేందర్ యాదవ్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ రాజు, చిన్న పోతన్న, మేరు సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, వేణుగౌడ్, రాజ్‌కుమార్, రమేశ్, జనార్దన్, మధు పాల్గొన్నారు.

కుభీర్: ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన ప ర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలని మండ లకేంద్రంలో ఆదివారం సాయంత్రం కొవ్వొ త్తుల ర్యాలీ తీశారు. యువకులు, గ్రామస్తు లు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలిస్తే కేసులు

- భైంసా ఏఎస్పీ అవినాష్‌కుమార్
- జిల్లాలో మైనర్ డ్రైవింగ్ నియంత్రణకు స్పెషల్ డ్రైవ్
- పట్టుబడినవారికి కౌన్సెలింగ్



భైంసాలో తనిఖీ చేస్తున్న ఏఎస్పీ అవినాష్‌కుమార్, సీఐ గోపీనాథ్

భైంసాటౌన్: మైనర్లకు వాహనాలిస్తే వాటి యజమా నులపై కేసులు నమోదు చేస్తామని ఏఎస్పీ అవినాష్‌కుమార్ అన్నారు. ఎస్పీ జానకీ షర్మిల ఆదే శాల మేరకు ఆదివారం పట్టణంలోని పలు ప్రాం తాల్లో మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా ద్విచక్రవాహనాలు నడుపుతున్న మైన ర్లకు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కౌన్సెలింగ్ ఇచ్చారు. అలాగే సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. వాహనదారు లు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపవద్దని సూచిం చారు. ఎస్సైలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

కుంటాల: కుంటాలలో ఎస్సై సి.అశోక్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేశారు. ధ్రువపత్రాలు వెంట ఉంచుకోవాలని వాహనదారులకు సూచించారు. కుంటాలలో ప్రతి ఆదివారం నిర్వహించే సంతలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తకుండా సహకరిం చాలని కోరారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

రెండు ట్రాక్టర్లు, బైక్‌లు సీజ్

భైంసారూరల్: మండలంలోని మాటేగాం గ్రామ సమీపంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వాహ నాలు తనిఖీ చేసి మైనర్లు నడిపిన నంబర్‌ప్లేట్ లేని రెండు బైక్‌లు, రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి పో లీస్‌స్టే షన్‌కు తరలించామని ఎస్సై శంకర్ పేర్కొన్నారు. అనంతరం మైనర్ల తల్లిదండ్రులను పిలి పించి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు ఎస్సై వివరించారు.

సారంగపూర్: మండలకేంద్రంలో బైక్‌లు నడు పుతూ పట్టుబడిన ఏడుగురు మైనర్లను పోలీస్‌స్టేష న్‌కు తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్ అన్నారు. అనం తరం వారికి జరిమానాలు విధించి వారి తల్లిదండ్రు లకు కౌన్సెలింగ్ చేశారు. మైనర్ల తల్లిదండ్రులకు ఎస్పీ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తామని ఎస్సై వివరించారు.

కడెం: స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా కడెంలో ఎస్సై ఎం .కృష్ణసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనాలతో నలుగురు మైనర్లు పట్టుబడగా కేసు నమోదు చేసి తల్లిదండ్రుల సమ క్షంలో కౌన్సెలింగ్ ఇచ్చారు.

ఖానాపూర్: పట్టణంలో స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించి వాహనాలతో పట్టుబడిన మైనర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వారి తల్లిదండ్రుల సమక్షంలో పోలీస్ స్టేషన్‌లో సీఐ అజయ్‌కుమార్ కౌన్సిలింగ్ నిర్వహిం చారు. కార్యక్రమంలో ప్రొబేషనరీ ఎస్సై శ్రావణి, సిబ్బంది ఉన్నారు.

లక్ష్మణచాంద: మండలకేంద్రంలో వాహనాలు నడు పుతున్న మైనర్లను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ చేశారు. ఎస్సై మాలిక్ రెహమాన్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సోన్: మండలంలోని సోన్‌లో వాహనాలు నడుపు తూ పట్టుబడిన నలుగురు మైనర్లను గుర్తించి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చినట్లు సీఐ గోవర్ధన్ తెలిపారు. అనంతరం హెల్మెట్ ప్రాధా న్యత, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిం చారు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దస్తురాబాద్: మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్, రేవోజీపేట గ్రామంలో వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్లకు, వారి తల్లిదండ్రుల సమక్షం లో కౌన్సెలింగ్ నిర్వహించినట్లు ఏఎస్సై భీమ్‌రావ్ అన్నారు. వాహనాలు నడిపిన నలుగురు మైనర్లకు జరిమానా విధించారు. హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, సిబ్బంది సురేందర్, షఫీ, రాజన్న ఉన్నారు.



సోన్‌లో మైనర్‌కు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ గోవర్ధన్

ఏడుగురిపై కేసు

లోకేశ్వరం: మైనర్లకు వాహనాలిచ్చిన ఏడుగురు యజమానులపై కేసు నమోదు చేశామని ఎస్సై అశోక్ తెలిపారు. మండలంలోని పుస్పూర్, రాయ పూర్‌కాండ్లీ గ్రామాల్లో వాహనాల తనిఖీలు చేప ట్టారు. వాహనాలను సీజ్ చేసి వారి తల్లిదండ్రుల సమక్షంలో మైనర్లకు కౌన్సెలింగ్ ఇచ్చినట్లు పేర్కొ న్నారు. ఏఎస్సై దిగంబర్, సిబ్బంది ఉన్నారు.

తానూరు: మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్లకు, వారి తల్లిదండ్రుల సమక్షంలో సీఐ మల్లేశ్ కౌన్సెలింగ్ నిర్వహించారు. వాహనాల ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని డ్రైవర్లకు సూచించారు. కార్యక్రమంలో ట్రెయినీ ఎస్సై నవనీత్‌రెడ్డి, సిబ్బం ది తదితరులు ఉన్నారు.



తానూరులో కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ మల్లేశ్



ఖానాపూర్‌లో మాట్లాడుతున్న సీఐ అజయ్‌కుమార్



కౌన్సెలింగ్ చేస్తున్న సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్

వార్డు ఆఫీసర్ల నియామకం

నిర్మల్‌చైన్‌గేట్: ఇటీవల గ్రూప్–4 పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన వారిలో 42 మందిని నిర్మల్ మున్సిపాలిటీకి కేటా యించారు. ఇందులో 31 మంది వార్డు ఆఫీసర్లు కాగా 1 జూనియర్ అసిస్టెం ట్, ఆరుగురు వార్డు ఆఫీసర్లు/జూనియర్ అసిస్టెం ట్లు, ఒక ఎఫ్‌బీఓ, ముగ్గురు బిల్ కలెక్టర్లు, ఒకరిని క్యాషియర్‌గా నియమిస్తూ మున్సిపల్ కమిషనర్ ఎ.జగదీశ్వర్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.

వార్డుల వారీగా వివరాలు

వార్డు	పేరు	సెల్‌నంబర్	వార్డు	పేరు	సెల్‌నంబర్
1	చందుల భరత్	96189 69915	22	సయ్యద్ ఇష్యాక్	96038 14566
2	డబ్ల్యూ.రేఖ	94400 37127	23	దంతాల విశ్వేశ్వర్	63055 82886
3	డబ్ల్యూ.భోజారం	99514 68523	24	తంబళ్లపర జ్యోతి	817999 0929
4	రాజారాం గంగాసాగర్	80963 88586	25	దేగం రాము	95537 59057
5	తేలు మల్లేశ్	99637 79950	26	దేగం రాము	95537 59057
6	జల్లేవారి నవీన్‌కుమార్	96663 80486	27	ఇప్ప అవనీష్	90002 16165
7	అయిషా నస్రిన్	97011 96567	28	బొల్లి రాణి	81255 08895
8	కందుల ప్రకాశ్	84639 40211	29	సందు అరుణ్	98664 16866
9	బలగం రజిత	85001 14684	30	గుమ్ముళ్ల ప్రవీణ్‌కుమార్	97048 59863
10	తిరుమల సాయిస్మరన్	99634 97352	31	అల్లి రక్షిత	80961 77173
11	అబ్బిడి ప్రవీణ	70754 85462	32	చీమల్ జ్ఞానేశ్వర్	96182 88168
12	పి.నిరోష	73823 43664	33	ఎస్.వనిత	77804 19620
13	సింధూజ మార	95155 30018	34	బోయిన్పల్లి నమిత	70938 34840
14	పల్లికొండ రాజు	77995 54640	35	కె.లింగన్న	99082 16764
15	క్లోం రమేశ్	90149 14322	36	ధరావత్ చందన్న	86393 12396
16	తల్ల సత్యనారాయణ	93466 74791	37	సింగారి సాయిచరణ్	70361 68185
17	ఎ.లింగయ్య	99089 28480	38	సింగారి సాయిచరణ్	70361 68185
18	మంద అభిజ్ఞ	70754 85462	39	డి. సందీప్‌కుమార్	77319 31478
19	కందగిరి ప్రీత	78930 61924	40	మొహమ్మద్ ఫర్హాన్	76750 65158
20	సామ ప్రశాంత్	96408 16376	41	పి.శ్యాంసుందర్	88855 57567
21	సాయన్న	83413 13191	42	కంపెల్లి అమల్‌దీపక్	98486 25989

విశ్వబ్రాహ్మణ సంఘ కార్యవర్గం

లక్ష్మణచాంద: మండలకేంద్రంలో ఆదివారం విశ్వ బ్రాహ్మణ సంఘం లక్ష్మణచాంద గ్రామ కార్యవర్గా న్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షుడిగా బిక్కునూరి రాజు, ఉపాధ్యక్షుడిగా ఎస్.చంద్రశేఖర్, క్యాషియర్‌గా ఏలేశ్వరం నరేశ్, కార్యదర్శిగా ఏలేశ్వరం గంగాధర్, సంయుక్త కార్య దర్శులుగా పగడపల్లి రాజేందర్, ఏలేశ్వరం భూమే శ్వర్, సభ్యులుగా బిక్కునూరి నారాయణ, నాగభూ షణ్, సుదర్శన్, అవినాష్, సాయి, రాజు ఎన్నిక య్యారు. ఈసందర్భంగా అధ్యక్షుడు బి.రాజును నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సయ్యద్ సిరాయుద్దీన్, కల్లెడ భూమన్న, ఆడెపు పోశెట్టి, లక్కం మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



అధ్యక్షుడిని సన్మానిస్తున్న నాయకులు

అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించాలి

నిర్మల్‌చైన్‌గేట్: రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రా లకు వచ్చే చిన్నారులకు సైతం వేసవి సెలవులు ప్రకటించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేశ్‌నాయక్, ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లా డారు. ఉమ్మడి జిల్లాలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటుతున్నాయని పేర్కొన్నారు. సెలవులు ప్రకటిం చి చిన్నారుల ఇళ్లకు వెళ్లి అంగన్‌వాడీ టీచర్లు సరుకు లు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలోని చాలా అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేవని.. అద్దె భవనాలల్లోనూ వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. వెం టనే సౌకర్యాలు కల్పించాలని కోరారు.



మాట్లాడుతున్న నాయకులు

'కేంద్రబలగాలను వెనక్కి రప్పించాలి'

ఖానాపూర్: ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఉన్న కర్రెగుట్టపై మోహరించిన కేంద్ర బలగాలలను ప్రభుత్వం వెనక్కి రప్పించాలని బహుజన కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పసుపుల వెంకన్న డిమాండ్ చేశారు. ఆదివారం ప ట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బ లగాలు మోహరించడంతో అక్కడా నివాసం ఉం టున్న ఆదివాసీ, గిరిజనులు భిక్కుభిక్కుమంటూ బతకాల్సి వస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు హెలికాప్టర్లు, డ్రోన్‌ల ద్వారా పర్యవేక్షిస్తూ 20వేల మంది సాయుధ బలగాలను మోహరించ డంతో రోజు బూటకపు ఎన్‌కౌంటర్లు జరుగుతున్నా యని అన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో 40 మందికి పై గా మావోయిస్టులు, అమాయక గిరిజనులు ఆది వాసీలు మరణించినట్లు ప్రసారమాధ్యమాల్లో తెలుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రప్రభు త్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరారు.

మక్కల వ్యాపారికి టోకరా..!

- రూ.7లక్షల విలువైన మక్కలతో పరారీ
- నకిలీ నంబర్‌ప్లేట్ లారీతో వచ్చి మోసం
- పోలీసులకు ఫిర్యాదు చేసిన వ్యాపారి

కుంటాల: రైతులవద్ద మక్కలు కొనుగోలు చేసిన వ్యాపారికి గుర్తు తెలియని వ్యక్తి టోకరా వేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండ లంలోని కల్లూరు గ్రామానికి చెందిన బొద్దుల శ్రీనివాస్ భైంసా, కుంటాల మండలాల్లో రైతుల వద్ద మక్కలు కొనుగోలు చేసి హైదరాబాద్, తూప్రాన్ ప్రాంతాల్లోని వ్యాపారులకు చేరవేస్తాడు. ఈనెల 23న హైదరాబాద్ నుంచి వచ్చానని లారీతో వచ్చిన ఓ వ్యక్తి స్థానిక వ్యాపారి శ్రీనివాస్ వద్దకు వచ్చి సుమారు రూ.7.52 లక్షల విలువైన 35 టన్నుల మక్కలు లోడ్ చేసుకుని వెళ్లాడు. అనం తరం మక్కల లోడ్ పంపించానని హైదరాబాద్‌లో ఉన్న వ్యాపారికి శ్రీనివాస్ ఫోన్‌లో తెలుపగా లారీ రాలేదని తెలుపగా స్థానిక వ్యాపారి కంగుతు న్నాడు. లారీతో వచ్చిన వ్యక్తికి ఫోన్ చేస్తే స్విచాఫ్ వచ్చింది. సదరు లారీ నంబర్ ఆధారంగా విచారణ చేపట్టగా కరీంనగర్ జిల్లా గంభీరావుపేట్‌కు చెందిన వాహనంగా గుర్తించారు. అక్కడికి వెళ్లి వ్యాపారుల వద్ద అడగగా తమ లారీ కాదని అక్కడి యజమాను లు చెప్పడంతో స్థానిక వ్యాపారి శ్రీనివాస్ మోసపో యినట్లు తెలుసుకున్నాడు. ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు శ్రీనివాస్ తెలిపాడు.

ఘనంగా బీఆర్ఎస్ రజతోత్సవం

నిర్మల్‌టౌన్: జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయా మండ లకేంద్రాలు, గ్రామాల్లో ఉన్న పార్టీ కార్యాలయాల్లో పార్టీ జెండా ఎగురవేశారు. నిర్మల్‌లోని పార్టీ కార్యా లయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం వరంగల్ జిల్లా ఎల్కతుర్తి సభ లో నిర్వహించిన రజతోత్సవ సభకు వాహనాల్లో తరలివెళ్లారు. జెడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, బీఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రామ్‌కిషన్‌రెడ్డి, మరుగొండ రాము, సుభాష్‌రావు, లక్ష్మణాచారి, పూదరి నరహరి, జగడం రాజు పాల్గొన్నారు.

సోన్: మండలంలోని ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు ఎల్కతుర్తి సభకు తరలివెళ్లారు. అంత కుముందు న్యూవెల్మల్ గ్రామంలో ఆ పార్టీ జెం డాను ఆవిష్కరించారు.

దస్తురాబాద్: మండలవ్యాప్తంగా బీఆర్ఎస్ ఆవి ర్భావ వేడకలు నిర్వహించారు. అనంతరం మండ లకేంద్రం నుంచి ఆ పార్టీ మండలాధ్యక్షుడు ఐల య్యయాదవ్ ఆధ్వర్యంలో సభకు వెళ్లారు.

లోకేశ్వరం: మండలంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించి.. ఎల్కతుర్తి సభకు తరలివెళ్లారు. శ్యాంసుందర్, దిగంబర్, సాగర్, సుభాష్‌రెడ్డి, సాయన్న పాల్గొన్నారు.

ఖానాపూర్: ఎల్కతుర్తి సభకు ఖానాపూర్ నుంచి బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్‌నాయక్ ఆధ్వర్యంలో నాయకులు తరలివెళ్లారు. అంతకు ముందు పార్టీ క్యాంపు కార్యాలయం నుంచి తెలం గాణతల్లి చౌరస్తా వరకు ర్యాలీ తీసి తెలంగాణతల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు.

కడెం: మండలకేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్య క్షుడు నల్ల జీవన్‌రెడ్డి పార్టీ జెండా ఎగురవేశారు. మాజీ ఎంపీపీ రాజేశ్వర్‌గౌడ్, రఫీక్‌అహ్మద్, తిరుప తిరెడ్డి, గంగన్న, రాముగౌడ్, లచ్చన్న ఉన్నారు.

బాసర: మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. పార్టీ మండలాధ్యక్షుడు కోర్వ శ్యామ్ ఆధ్వర్యంలో నాయ కులు సభకు వెళ్లారు.

కుంటాల: బీఆర్ఎస్ సభకు మండలంలోని ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు వాహనాల్లో తర లివెళ్లారు. బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ కిరణ్ కొమ్రేవార్, మండల కన్వీనర్ దత్తాద్రి, సోషల్ మీడియా ఇన్‌చార్జి పెంటవార్ దశరథ్, రజినీకాంత్, పోశెట్టి, దత్తు, గగన్, నరేశ్‌కుమార్, భోజన్న, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: ఎల్కతుర్తి సభకు మండలంలోని గ్రామాల నుంచి నాయకులు పార్టీ మండలాధ్య క్షుడు కొరిపెల్లి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్లారు. మహేశ్, రవి, రాజేశ్వర్, నరేశ్, ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ముధోల్: మండలకేంద్రంతోపాటు తరోడా, బోరిగాం, కారేగాం తదితర గ్రామాల నుంచి బీఆర్ ఎస్ శ్రేణులు వరంగల్‌కు తరలివెళ్లారు.



నిర్మల్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో తెలంగాణతల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



ఖానాపూర్‌లో తెలంగాణతల్లి విగ్రహం వద్ద పూలమాల వేస్తున్న జాన్సన్‌నాయక్



సోన్: న్యూవెల్మల్‌లో జెండా ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

సామాజిక తనిఖీ గ్రామసభ

సారంగపూర్: మండలంలోని జామ్‌లో 2024–25 లో చేపట్టిన ఉపాధి పనుల రికార్డుల పరిశీలనకు ఆదివారం గ్రామసభ నిర్వహించారు. సామాజిక తనిఖీ డీఆర్పీ మహేశ్ వివరాలు వెల్లడించారు. గ్రామంలో రూ.కోటి నిధులతో 472 కుటుంబాలు ఉపాధి పనులు చేసినట్లు తెలిపారు. ఈనెల 29న నిర్వహించే సామాజిక తనిఖీ ప్రజావేదికలో పూర్తి వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమం లో ఏపీఓ లక్ష్మీరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరేశ్, ఉపాధి కూలీలు తదితరులు ఉన్నారు.

'బ్లాక్‌మెయిల్ రాజకీయాలు మానుకోవాలి'

కడెం: బీఆర్ఎస్ నాయకులు బ్లాక్‌మెయిల్ రాజకీ యాలు మానుకోవాలని బీజేపీ మండలాధ్యక్షుడు కాశవేణి శ్రీనివాస్ అన్నారు. ఆది వారం మండలం లోని ఉడుంపూర్ గ్రామంలో మాట్లాడారు. ఉడుం పూర్ నుంచి బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరినట్లు ఆ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులకే కండువాలు కప్పి వారు బీజేపీ నాయకులు పార్టీలో చేరానడం సరికాదని పేర్కొన్నారు. అనంతరం బీజేపీ నాయకులతో కలిసి మన్‌కీబాత్ కార్యక్రమం వీక్షించారు. ఇందులో మాజీ ఎంపీటీసీ నగవత్ శారద, కొటే శేఖర్, మెంగాని తిరుపతి, సాయిగౌడ్, బెడద నరేశ్, శ్రీనివాస్, కొంపల్లి తిరుపతి తదితరు లున్నారు.



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

కిరాణం దగ్ధం.. రూ.రెండు లక్షలు నష్టం

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని బంగల్‌పేట్ పరిధి మహాలక్ష్మి వాడలో శనివారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ జరిగి కిరాణ దుకాణం దగ్ధమైంది. స్థానికుల వివరాల ప్రకారం.. పేద కుటుంబానికి చెందిన బైండ్ల వనజ తన భర్త మానసిక పరిస్థితి సరిగా లేకపోవడంతో కిరాణం నడుపుతూ కుటుం బాన్ని పోషిస్తుంది. వనజకు పాప, బాబు ఉన్నారు. ఎప్పటిలాగే దుకాణం బంద్ చేసి శనివారం రాత్రి ఇంటికి వెళ్లింది. అర్ధరాత్రి దుకాణంలో మంటలు అంటుకోవడంతో ఎవరూ గుర్తించలేదు. ఉదయం గమనించిన స్థానికులు వనజకు చెప్పడంతో ఆమె వచ్చి బోరుమంది. ఈ ఘటనలో సామగ్రి కాలిబ ూడిదవగా సుమారు రూ.రెండు లక్షల వరకు నష్టం వాటిల్లింది. జీవనోపాధి కోల్పోయామని.. అధికారులు ఆదుకోవాలని ఆమె వేడుకొంది. ఈసందర్భం గా స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ రూ.5 వేలు, కాలనీవాసులు ఆర్థిక సాయం అందిస్తూ అండగా నిలుస్తున్నారు.